ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శుక్రవారం 28 మార్చి 2025 www.prajaaswaramdaily.com 2 pm

# మయన్మార్‌లో మరోసారి భూకంపం

**4.7గా తీవ్రత నమోదు..**
**వరస భూకంపాలతో ప్రజల్లో భయాందోళన..**

హైదరాబాద్ : ఇప్పటికే మృతుల సంఖ్య 1000ని దాటింది. భవనాల శిథిలాల కింద చాలా మంది ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే, శనివారం మధ్యాహ్నం మరోసారి మయన్మార్‌ని భూకంపం వణించింది. 4.7 మాగ్నిట్యూడ్‌తో భూకంపం వచ్చింది. భూకంప లోతు 10 కి.మీగా ఉంది. దీనికి ముందు శనివారం మధ్యాహ్నం 3.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. శనివారం ఉదయం నుంచి ప్రకంపనలు వస్తూనే ఉన్నాయి.

శుక్రవారం రోజు 7.7, 6.7 తీవ్రతతో వచ్చిన భూకంపాలు వల్ల భారీ నష్టం ఏర్పడింది. మయన్మార్ జుంటా ప్రభుత్వం అంత ర్జాతీయ సాయాన్ని కోరింది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాల్లో విపరీతమైన నష్టం ఏర్పడింది. భూకంప తీవ్రత సమీప దేశాలైన భారత్, కంబోడియా, చైనా, లావోస్‌లో కూడా కనిపించింది. భారత్ దెబ్బతిన్న మయన్మార్ కోసం 15 టన్నుల రిలీఫ్ మెటీరియల్‌ని పంపింది. ఇందులో టెంట్స్, బ్లాంకెట్స్, వాటర్ ప్యూరిఫైయర్స్, మెడిసిన్స్ ఉన్నాయి. హిండన్ ఎయిర్ బేస్ నుంచి ఇండియన్ ఆర్మీకి చెందిన విమానం ఈ సమాగ్రిని తీసుకెళ్లింది.

మయన్మార్‌లో భూకంపాలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల జాబితాలో ఉంది. ఈ ప్రాంతంలో సాగైంగ్ ఫాల్ట్ లైన్ కారణం భూకంపాలు వస్తున్నాయి. ఇండియన్ టెక్టానిక్ ప్లేట్, బర్మా మైక్రోప్లేట్ రాపిడి కారణంగా అపారమైన శక్తి భూకంపంగా విడుదలవుతోంది. ఈ ఫాల్ట్ లైన్ చివర థాయ్‌లాండ్ వరకు ఉండటంతో తాజా భూకంపం వల్ల మయన్మార్‌తో పాటు ఆ దేశము కూడా ప్రభావితమైంది.



# గుడిమల్కాపూర్‌లో కాల్పుల కలకలం..

**అదుపులో నిందితుడు**

హైదరాబాద్: నగరంలోని గుడిమల్కాపూర్‌లో కాల్పులు కలకలం సృష్టించాయి. గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ ప్యాలెస్‌లో 'ఆనం మీర్జా' ఎక్స్‌పో జరుగుతోంది. ప్రదర్శనలో ఇద్దరు దుకాణదారుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే వారిలో ఒక దుకాణదారుడు గాల్లోకి కాల్పులు జరిపాడు. దీంతో ఎక్స్‌పోకు వచ్చిన సందర్శకులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అక్కడి నుంచి పరుగులు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. గాల్లోకి కాల్పులు జరిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం



**ఇదొక గొప్ప ముందడుగు**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్: తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క  అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. ఇవాళ హిమాచల్ రాజధాని శిమ్లాలో  ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి విద్యుత్ ఒప్పందం కుదుర్చు కున్నారు.

"థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి (జల విద్యుత్) వ్యయం తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ (జల విద్యుత్) ఉత్పత్తికి అనువుగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుంది" అని భట్టి తెలిపారు.

# రామ్‌చరణ్‌కు థ్రిల్ ఇచ్చిన  ఉపాసన

**బర్త్‌డే వేడుకల్లో నాగార్జున**

హైదరాబాద్: కథానాయకుడు రామ్‌చరణ్‌కు ఆయన సతీమణి ఉపాసన పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ వేడుకకు వచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

'మార్చి 27 ఎప్పటికీ సంతోషకరమైన రోజు. మీరంతా విచ్చేసి ఈ రోజును మరింత ప్రత్యేకం చేశారు' అని ఉపాసన సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ చేశారు. చిరంజీవి, సురేఖ, సుస్మి తలతో రామ్‌చరణ్, ఉపాసన కలిసి దిగిన ఫొటోను పంచుకున్నారు. మరో ఫొటోలు చిరంజీవి, నాగార్జులతో పాటు సన్నిహితులు, స్నేహితులు కూడా ఉన్నారు. వారందరికీ ఉపాసన కృతజ్ఞతలు తెలిపారు.

ఇక రామ్‌చరణ్ సినిమాల విషయానికొస్తే, బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' (Peddi) చిత్రంలో నటిస్తున్నారు. వింటేజ్ స్పోర్ట్స్ డ్రామాగా ఇది రూపొందనుంది. జాన్వీ కపూర్ కథానాయిక. ఉగాది కానుకగా ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేయనున్నారు.



# మలయాళ సినిమాలూ.. చేస్తా

**రష్మిక**

సినిమా : కొత్త సవాళ్లను ఎప్పుడూ స్వీకరిస్తానని నటి రష్మిక తెలిపారు. అంతేకాదు, దక్షిణాదిలో ఉన్న పోటీత త్వంపైనా మాట్లాడారు. "మీ ఎంపికలే మిమ్మల్ని నటుడి నుంచి స్టార్‌గా వేరు చేస్తాయి' అని ఓ పుస్తకంలో చదివాను. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయాలను కోవడం నా ఛాయిస్. కన్నడ, తెలుగు, తమిళ, హిందీలో చేశా. రాబోయే రోజుల్లో మలయాళంలోనూ చేయా లనుంది. ఆ అవకాశం కూడా వస్తుందని ఆశిస్తున్నా. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలన్నీ నా సొంత నిర్ణయాలే. నాకెవరి నుంచి సూచనలు, సలహాలు లేవు. కూర్గ్ నుంచి కన్నడ పరిశ్రమకు వచ్చి, అక్కడ తొలి అవ కాశాన్ని అందుకున్నాను, ఆ తర్వాత తమిళ, హిందీ భాషల్లో నటించాను అదే సమయంలో వారెవరూ నాకు తెలియదు. నా జీవితం నాదే. ఈ నిర్ణయాల వల్ల రేపు ఏం జరిగినా దానికి పూర్తి బాధ్యత కూడా నాదే. ఇక పోటీ అంటారా? దానితో నాకు సంబంధం లేదు. ప్రతి ఒక్కరూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లడమే" అని రష్మిక అభిప్రాయ పడ్డారు.



సల్మాన్‌ఖాన్‌తో  కలిసి ఆమె నటించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'సికిందర్' .. ఏఆర్ మురుగదాస్ దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం రంజాన్ సందర్భంగా ఈనెల 30న  ప్రేక్ష కులను పలకరించడానికి రానుంది. చిత్ర ప్రచార కార్య క్రమాల్లో సల్మాన్‌తో రష్మిక కలిసి పాల్గొన్నారు.